# ఘనా కు రాష్ట్రపతి పర్యటన (జూన్ 12-14, 2016)

జూన్ 06, 2016

1. రిపబ్లిక్ ఆఫ్ ఘనా అధ్యక్షుడు, హిస్ ఎక్సెలెంసి Mr జాన్ డ్రామాని మహామ ఆహ్వానం మేరకు, గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ రిపబ్లిక్ ఆఫ్ ఘనా కు 12-14 జూన్ 2016 లలో అధికార పర్యటన పై వెళ్తున్నారు. భారత రాష్ట్రపతి తో పాటు ఒక రాజ్య మంత్రి, నలుగురు పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు మరియు పాత్రికేయుల బృందం వెళ్తారు.
2. గౌరవనీయులైన రాష్ట్రపతి ఆగమనం పై రిపబ్లిక్ ఆఫ్ ఘనా ఉపాధ్యక్షుడు HE Mr. క్వెసి బెకోఏ అమిస్సహ్-ఆర్థర్ స్వాగతం పలుకుతారు మరియు వారికి సంప్రదాయ ఘనీయన్ స్వాగతం ఇస్తారు.
3. గౌరవనీయులైన రాష్ట్రపతి అధ్యక్షుడు మహామ తో ఒన్-టు-ఒన్ సమావేశము జరుపుతారు ఆ పై డెలిగేషన్-స్థాయి చర్చలు జరుగుతాయి. భారత్ మరియు ఘనా ల మధ్య జాయింట్ కమిషన్ ఏర్పాటు మరియు కల్చరల్ ఎక్స్చేంజి ప్రోగ్రాం పునరుద్ధరణల తో సహా అనేక అంగీకరాలు సంతకాలపై తయారు లో వున్నాయి.
4. సంయుక్త వాణిజ్య ఫోరం లో మరియు ఘనా విశ్వవిద్యాలయంలో గౌరవనీయులైన రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఇంకా, గౌరవనీయులైన రాష్ట్రపతి గౌరవార్థం భారత హై కమిషనర్ ఏర్పాటు చేసే విందులో గౌరవనీయులైన రాష్ట్రపతి భారత నాగరికులతో ముఖాముఖీ జరుపుతారు.
5. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ వారు కానుక ఇచ్చిన మహాత్మా గాంధీ శిలా విగ్రహాన్ని గౌరవనీయులైన రాష్ట్రపతి ఆవిష్కరిస్తారు మరియు భారత్ సహాయం చేసిన ఓ లైన్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిర్మించబడిన గొప్ప భవంతి, ఫ్లాగ్ స్టాఫ్ హౌస్ (ఘనీయన్ ప్రెసిడెన్షియల్ కాంప్లెక్స్) లో ఒక మొక్కను నాటుతారు. US$ 2.86

మిలియన్ల భారత సహాయంతో ఏర్పాటు చేయబడ్డ భారత్-ఘనా కోఫీ అన్నన్ సెంటర్ ఆఫ్ ICT ఎక్సెలెన్స్ ను కూడా గౌరవనీయులైన రాష్ట్రపతి సందరిస్తారు.

6. ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడులు సూటిగా పెరుగుతున్నాయి.  ఈ రోజున ఘనా లో భారత సంచిత పెట్టుబడులు US$ 1 బిలియన్ ను దాటాయి మరియు 2015-16 లో ద్వైపాక్షిక వాణిజ్యం US$ 3 బిలియన్లను దాటింది.
7. గౌరవనీయులైన రాష్ట్రపతి మరియు వారితో పాటు వచ్చిన డెలిగేషన్ గౌరవార్థం అధ్యక్షుడు మహామ స్టేట్ బంక్వెట్ ఇస్తారు.
8. గౌరవనీయులైన రాష్ట్రపతి 14 జూన్, 2016 న కోటె డే ఈవోయిరే కు బయలు దేరతారు.

న్యూ ఢిల్లీ

జూన్ 06, 2016